Regn. No. H.NL 18

12 పేజీలు 75 పైసలు.

15-7-1983 శుక్రవారం

Grams: XEROX
జెరాక్స్
(ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు.
ప్రాంసరీనోట్లు, రైసెన్సులు, ప్లానులు
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసి యివ్వబడును.
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్: 8649

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 28

SUGUNA
సుగుణా
మోటార్లు, పంపుసెట్లు
మోనో బ్లాకులు, విస్తృత పంపులు
జెట్ పంపులు లభించును.
Phone: Off: 5189 Res: 5852
M/s మూర్తి యింజనీరింగ్ కం.,
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు-1.

# రామణ్ తర్వాత ఎ వి ఎస్ రెడ్డి?

## ఐ. ఎ. ఎస్. అధికారుల కీచులాటల్లో బలికాబోయేది...

రాష్ట్ర ఐ. ఎ. ఎస్. అధికారులలో గతంలో ఎన్నడూ లేనంతగా చీలికలు ఏర్పడి పరస్పరం దెబ్బతీసుకోవాలని ప్రయత్నిస్తున్నందువల్ల పరిపాలనా యంత్రాంగం స్తంభించిపోయే తీవ్ర ప్రమాదం ఏర్పడింది. ఐ. ఎ. ఎస్ అధికారులలో చీలికలు ఇప్పట్లో వచ్చినవేమీ కాదు. అయితే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వారిలో ఏర్పడిన మనస్పర్థలు

**హైదరాబాదు లేఖ**

మరింత తారాస్థాయిని అందుకున్నాయి. ఫలితంగా ముఖ్యమైన ఫైళ్ళ కదలికలో మందకొడితనం ప్రవేశించింది. ఏ క్షణంలో ఏమవుతుందోననే భయంతో కొట్టుమిట్టాడుతున్నందువల్ల ఫైళ్ళను చూడడంలో నిర్ణయాలు తీసుకోవడంలో అధికారులు మనస్సు కేంద్రీకరించలేకపోతున్నారు. అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతున్నది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవినుంచి శ్రీ బి. ఎన్. రామణను ప్రభుత్వం తొలగించడం పరిపాలనా యంత్రాంగంలో ఏర్పడిన ప్రతిష్టంభనకు పరాకాష్టగా చెప్పుకోవచ్చు. కాని రామణను తొలగించడానికి అధికారులలో గ్రూపు తగాదాలే కాకుండా అనేక ఇతర కారణాలుకూడా దోహదంచేశాయి. అధికారులలో మూడు ముఖ్యమైన గ్రూపులు ఉన్నాయి. ఒకటి రామణ వర్గం మరొకటి రెవిన్యూ కమిషనర్‌గా పనిచేసి స్వచ్ఛందంగా రిటైరైన శ్రీ సి. ఎజా. శాస్త్రి గ్రూపు. తెలుగుదేశం పార్టీ నాయకులు అండదండలుగల వారందరు ఇంకో ప్రత్యేక గ్రూపుగా వ్యవహరిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రామణను ప్రధాన కార్యదర్శి పదవిలో నియమించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆయనను తొలగిస్తారని భావించారు. కాని అధికారపార్టీలోని ఒక బలమైన వర్గం అండదండలు ఉండడం వల్ల ఆయన ఆ పదవిలో కొనసాగారు. ఒక వర్గం మద్దతు ఇస్తున్నందువల్ల ఆ వర్గానికి వ్యతిరేకంగా ఉండే మరోవర్గం రామణను తొలగించాలని ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవడం అప్పటినుంచే ఆరంభమయింది. శ్రీ భవనం వెంకటరాం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాత్కాలిక కార్యదర్శిగా నియామకమైన రామణను శ్రీ విజయభాస్కరరెడ్డి హయాంలో ఆ పదవిలో ఖాయం చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఓడిపోయి తెలుగుదేశం అధికారంలోకి రాగానే అదను చూసుకొని రామణ తన ప్రత్యర్థులపై పనిపట్టడం ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించగా వచ్చిన దర్యాప్తు నివేదికల ఆధారంగా అవినీతిఆరోపణలపై వెంటనే శ్రీ పి. వి. పవిత్రణను శ్రీ మురళీధరరావును సస్పెండ్ చేశారు. అయితే కేవలం కక్ష తీర్చుకునేందుకే తమను సస్పెండ్ చేశారని వీరు ప్రకటించారు. తాను వెనుకబడిన తరగతులకు చెందినవాడు కావడంతోపాటు తనకు సీనియారిటీ ఎక్కువగా వుండడవల్ల తనపై కుట్రచేసి అక్రమంగా సస్పెండ్ చేశారని శ్రీ మురళీధరరావు అన్నారు. రిటైరైనఅధికారి సి. ఎజా. శాస్త్రి. మత్స్యశాఖ డైరెక్టర్‌గావున్న శ్రీ హెచ్. కె. బాబు. ఇళ్ళపై ఎ. సి. బి. దాడులు జరగడానికి. సంతానం. ఎం.వి.ఎస్. ప్రసాదరావు సస్పెండవడానికికూడా కేవలం కక్షలే కారణమనే ఆరోపణలువచ్చాయి. శ్రీ ప్రసాదరావు సస్పెన్షన్‌పై హైకోర్టు స్టే యిచ్చింది. ప్రసాదరావు ఐ. ఎ. ఎస్. అధికారుల సంఘానికి గౌరవకార్యదర్శిగా వుంటూ రామణ గతంలో చేసిన అవకతవకలపై ఒక కరపత్రాన్ని కూడా ప్రచురించారు.

రామన్‌కంటే ఎక్కువ సీనియారిటీ ఉండి భూమిశిస్తుకమిషనర్‌గా ఉన్న శ్రీ టి. ఆర్. కె శాస్త్రిని సస్పెండ్ చేయడానికి కూడా ఎంతో ప్రయత్నించినట్లు తెలుస్తున్నది. ఆయనపైఆరోపణలేమైనా ఉన్నాయేమోనని కూలంకషంగా పరిశీలించి గట్టి ఆధారాలు లేనందువల్ల కక్షసాధింపు చర్యగా పురావస్తుశాఖ కమిషనర్‌గా వేశారు తనపై జరుగుతున్న కక్షసాధింపుచర్యలకు నిరసనగా స్వచ్ఛందంగా రిటైర్ కాగలనని శ్రీ శాస్త్రి సంసిద్ధత ప్రకటించారు. ముఖ్యమంత్రికి ఏమీ తెలియనందువల్ల ఆయనను అడ్డం పెట్టుకుని రామన్ ఈ చర్యలన్నీ తీసుకు

—కొరవ 8 వ పేజీలో

## జిల్లాలు 36 కాబోతున్నాయా ?

గౌతమిజిల్లా, పినాకినిజిల్లా, మంజీర జిల్లా, అల్లూరిసీతారామరాజుజిల్లా గురజాడ అప్పారావుజిల్లా....

ఇవన్నీ ఎక్కడున్నాయని ఆశ్చర్యపకకండి! త్వరలో రాబోతున్న జిల్లాలివి. రాష్ట్రంలో పెద్దయెత్తున జిల్లాల పునర్విభజన జరగబోతూందని; ఇప్పటి 23 జిల్లాలను 36 జిల్లాలుగా విభజించబోతున్నారని నమ్మకంగా తెలుస్తున్న వర్తమానం. అందుకు సంబంధించిన ప్రాథమిక పరిశీలనలు వగైరాలన్నీ దాదాపుపూర్తయ్యాయని; త్వరలో ఆర్డినెన్స్‌ద్వారానో, లేక శాసనసభలో బిల్లుప్రవేశపెట్టిఅయినా పునర్విభజన కార్యక్రమం అమలు చేయబోతున్నారని అంటున్నారు.

కొత్తగా తిరుపతి, నరసరావుపేట, గుంతకల్లు, రాజమండ్రి, మన్యం ప్రాంతాలన్నిటినీ కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లా.... ఇట్లా తొమ్మిది జిల్లాలు వస్తాయట. కృష్ణ జిల్లాను విజయవాడ, మచిలీపట్టణంజిల్లాలుగా విభజించవచ్చు నంటున్నారు.

**రేపటి వార్త**

తిరుపతి జిల్లాలో తిరుపతి, సత్యవేడు వగైరా చిత్తూరుజిల్లా ప్రాంతాలతో పాటు, నెల్లూరుజిల్లాకు చెందిన నాయుడుపేట తాలూకా, వెంకటగిరి తాలూకాలో కొంతభాగం కలపవచ్చు.

జిల్లాల పునర్విభజనతోపాటు పేర్లు కూడా మారుస్తారట, విజయనగరం జిల్లాను గురజాడ అప్పారావు జిల్లా చేస్తారట. నదులపేర్లు, లేదా ప్రముఖుల పేర్లతో జిల్లాలు ఏర్పరుస్తారట. తిరుపతి జిల్లా వెంకటేశ్వరజిల్లా కావచ్చు. ప్రకాశం, కె. వి. రంగారెడ్డి జిల్లాలపేర్లు అట్లాగే కొనసాగవచ్చు.

మిగతా జిల్లాలమాట అటుంచి, మనజిల్లావరకు నాయుడుపేట, వెంకటగిరి తాలూకా ప్రాంతాలను తిరుపతితో కలిపి బాలాజీ జిల్లా నేర్పాటుచేయాలనే ఆలోచన చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలోనే వచ్చింది. ఐతే జిల్లాను చీల్చడం న్యాయంకాదని అప్పట్లో పత్రికలు, ప్రజలు అభిప్రాయంవెల్లడిచేయడంతో ఆ ఆలోచనను అదిలోనే విరమించుకున్నారు. అప్పుడట్లా ప్రజాభిప్రాయానికి విలువనివ్వడం జరిగింది.


మరి యిప్పుడు 'అహంబ్రహ్మ' ప్రభుత్వంకదా: ఇందులో చెప్పేదెవరు, వినేదెవరు?

COLOUR, BLACK & WHITE
**T. V. Sets,**




DEALERS
PHONE 5428
STEREO SOUNDS
TRUNK ROAD, NELLORE-524001

Our Service Tells the Difference



HALLWYN
Godrej
Kelvinator
REFRIGERATORS
SALES & SERVICE
BABU ELECTRONICS
NELLORE. Phones: 4212-5078

# బాలచెన్నయ్య బోర్డు తిప్పినట్లేనా?

ఆనంవాళ్ళకు వైరం దాగున్నట్టులేదు. అన్నిట్లో అవకాశాలే. అన్నిటా ప్రతికూలతే. శాసనసభ ఎన్నికల్లో మంత్రి శ్రీనివాసులురెడ్డికి చివరిక్షణంలో తెలుగుదేశం టిక్కెట్టురావటం, ఆయనా గెలవటం... దీంతో వారిద్దరి మారిపోయి వచ్చే ఉన్నది. మంచివైపు తిరిగిన ఆ మార్పు ప్రారంభమైంది అప్పుడు కాదు; అంతకుముందే ప్రారంభమైంది. పంచాయితీసమితులు, భూమి అభివృద్ధి బ్యాంకి. కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి.. ఒకదానివెంట ఒకటి చకచకా వారికి విజయాన్ని చేకూర్చాయి. శాసనసభ విజయాదు జిల్లాలో రాజకీయశక్తిగా వారికి పునః ప్రాభవాన్ని చేకూర్చాయనుకున్నాము. కాని వున్నట్టుండి కథ అడ్డం తిరిగింది. తాత్కాలికంగా అనుకూలతాలన్ని కల్గించిన ఈ 'దశ' ను జ్యోతిశ్శాస్త్రంలో ఏమంటారో మాకు తెలియదు: వెంకటరెడ్డిగారే చెప్పాలి!

ఆరునెలల్లోనే 'దశ' వెనుదిరగడానికి కారణమేమిటి? కారకులెవరు? ఈ విభేదాలకు ప్రేరకులెవరు? జిల్లాలో మీరా మేమా అనే పోటీ పోరాటపరిస్థితులు ఎందుకు ఉత్పన్నమయ్యాయి? ఇవి పరిష్కారమవుతాయా? తిరుగులేని పరాకాష్ఠ స్థితికి చేరుకుంటాయా?

.. మా రాజకీయ పరిశీలకుడు ..

ఈనాటి ఆ రెండు వర్గాల సంబంధం ఇన్ని ప్రశ్నలకు ఇన్ని అనుమానాలకు ఆస్కారం కల్గిస్తున్నది. గ్రంథాలయ ఎన్నికలో ఆనంవారి ప్రతినిధి చర్చించలేదు నల్లపరెడ్డి వర్గం. ముఖ్యంగా శ్రీ పాపిరెడ్డి. ఆ గొడవ అందరికీ తెలిసిందే. దాని తర్వాత మహామంత్రి, తెలుగుదేశం మహానాయకుడైన రామారావుగారు ఇద్దరిమధ్య సయోధ్యలు చేస్తారనుకున్నారు. అటువంటి ఆలోచనైనా ఆయనకు కలిగించో లేదో మనకు తెలియదు. ఇప్పుడు ఎన్.జి.ఓ. [illegible] తెలుగుదేశంపార్టీ జిల్లాశాఖ కన్వీనర్ను నియమించింది: మనజిల్లాకు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు నియమించబడ్డారు. సహజంగా ఎవరు నియమించబడి వుండాలి? ప్రస్తుతం తెలుగుదేశంపార్టీలో శ్రీ ఆనం వెంకటరెడ్డి సీనియర్: ఇటువంటి పోరాటంలో ఒకసారి ఆరితేరినవారు. అటువంటివార్ని కాకుండా చంద్రశేఖరరెడ్డినే నియమించడంలో ప్రత్యేకత ఏమైనావుందా? వుండితీరాలనే రాజకీయుల అభిప్రాయం.

ఏదైనా పదవిపద్ధతప్పుడు మంత్రి శ్రీనివాసులురెడ్డికి తనఅన్నతప్ప ఇంకా కరు దృష్టిలోవుండరు. అది జగమెరిగిన సత్యం. జిల్లా కన్వీనరుగా చంద్రశేఖరరెడ్డి నియామకం శ్రీనివాసులురెడ్డి వల్ల జరిగివుంటుంది. దానివిషయమెట్లున్నా. ఆనం పార్టీలో ఆనంవారిని నల్లపరెడ్డి వర్గం సీనియర్లుగా పరిగణించడమేలేదని తెలిసింది. ఆ రెండువర్గాలమధ్య అనేక పెద్ద వివాదముంటాయి. తాము తెలుగుదేశంలో చాలముందు చేరారట; ఆనం వాళ్ళు చిట్టచివర్న చేరారట. అందువల్ల పార్టీలో తాము అధికులమని, తమమాట చెల్లుబడి కావాలనేది నల్లపరెడ్డి వాదనట. బహుశా అది పాపిరెడ్డిగారి వాదంగా వుండవచ్చు. నల్లపరెడ్డి వర్గానికి, ఇటువంటి విషయాల్లో పాపిరెడ్డిగారు నాయకత్వం వహిస్తున్నారు. గ్రంథాలయం ఎన్నిక గొడవలకు పాపిరెడ్డిగారిదేగదా పౌరోహిత్యం!

నిజమే: తెలుగుదేశం పార్టీలో సీనియర్లు వాళ్ళే. వాళ్ళలోకూడా సీనియరు పాపిరెడ్డి. పార్టీం ప్రదర్శనం పూర్తయి, ఏ తగలాటం లేకుండా వుండినవారు పాపిరెడ్డి. అందువల్ల తెలుగుదేశం పుట్టకకు ముందే అప్లికేషన్ పెట్టుకోగలిగారు. కాబట్టే పార్టీలో రామారావు తర్వాతవీట ఆయనదే అయింది. కాని నల్లపరెడ్డివారిది అట్లాకాదు. తింపుడు కళ్ళం అటుగా పెట్టుకొనివుండిన స్పీకరు పదవికూడా దూరంకాగా. ఎన్నికలు దగ్గరపడ్డాయికాబట్టి శాసన సభ్యత్వాన్ని 'త్యాగం'చేసి. గొప్ప ప్రదర్శనగా పోయి శ్రీనివాసులురెడ్డి తెలుగుదేశంలో చేరారు. ఎన్.టి.రా గీకానీయ తర్వాతివాళ్ళే. ఆనం శ్రీనివాసులురెడ్డి తెలుగుదేశంలో చేరడం ఎన్.టి.కి ఇష్టమేలేదు. కాని సమాధానపర్చారు. ఆయన్ను అనుసరించారు. అదృష్టవంతులయ్యారు. ఆనం.వాళ్ళ చిలిక చివరిదే. అదికూడా కాంగ్రెస్ టికెట్ రానితర్వాత. ఈ వాస్తవాన్నిబట్టి చెప్పవలసిగా చెప్పాలంటే తెలుగుదేశంలో ఆనం వాళ్ళు సీనియర్లుకారు. కాని జిల్లా రాజకీయాలలో?


ఆవివాదం మనకనవసరం. వారిద్దరి మధ్య విభేదాలు ఎంతవరకు పోయాయంటే. పార్టీలోనివారిని మేమా? వాళ్ళా? తేల్చుకోవలసిన తెగతెంపులస్థితికి వచ్చాయి. ముఖ్యంగా జిల్లాపరిషత్తు ఛైర్మన్ డాక్టర్ బాలచెన్నయ్యమీద ఈ ఒత్తిడి ఎక్కువగావున్నట్లుంది. ఈరోజు కాదు, చాలరోజులక్రితమే ప్రారంభమైనట్లుంది. "రెండుపడవల్లో కాలు పెడుతున్నావు" అని మంత్రి శ్రీనివాసులురెడ్డి బాలచెన్నయ్యను కొంతకాలం క్రితం హెచ్చరించాడట. మేము రెండువారాల క్రితమే వ్రాశాము. బాలచెన్నయ్య సందిగ్ధంలో పడిపోయాడు అని. ఇప్పటివరకు బాలచెన్నయ్య కాళ్ళు రెండుపడవలలోనే వున్నాయి. వీళ్ళను వదలకుండా, ఆయన్ను వీరో దించకుండా బాలచెన్నయ్య పర్మనెంట్ బ్రాడుమీద పడిపోకుండా నడుస్తున్నాడు. కాని ఇక అట్లా వీలుపడేట్లులేదు. రెండుకాళ్ళు ఒకపడవలోకే తీసుకోవలసిన పరిస్థితులు దగ్గరపడినట్లున్నాయి!



అనుబంధమా?
అధికారమా?
ఎటు దారి?

14 తేది సర్వేపల్లి ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డిగారి ప్రోగ్రాం ప్రత్యేకంగా ఏర్పాటైనట్లుంది. అది ఎటూ దానంతట అది రద్దయిందనుకోండి; ఆ కార్యక్రమం ఏర్పాటుకాకుండాచూడాలని. జరక్కుండా చేయాలని ఆనంవారి పట్టుదల. వెంకటాచలం సమితి తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డికి ముందు హాకుంటారీ అయింది. అతను పెడచెవిని పెట్టాడు. ఆనంవారితో తెగతెంపులు చేసుకొన్నట్లుగా, సర్వేపల్లి ఎం. ఎల్. ఎ.తో చేరి కార్యక్రమాన్ని

—కొరవ 10 వ పేజీలో

మా యింటి దివ్యజ్యోతి
మా ఆత్మబంధువు
పేద ప్రజల జీవనజ్యోతి
ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

# కె. వి. ఆర్.

(కలవకూరు వెంకటరెడ్డిగారి)

## ఎనిమిదవ వర్ధంతి

20-7-1983 తేది బుధవారం కె. వి. ఆర్. గారి సమాధితోటలో జరుగును.

వారి పవిత్రాత్మకు

మా శ్రద్ధాంజలి

సమర్పిస్తున్నాము.

-కె. వి. ఆర్. బ్రదర్సు అండ్ సన్స్

# వెంకటగిరి జరీ చీరలలో మోస పోతున్నది ఎవర్రు ?

మా విలేఖరి

[వెంకటగిరి చేనేతపరిశ్రమను గూర్చి రెండు వారాలక్రితం రాశాము. మరికొంత పరిశీలన తర్వాత, కొందరు చేనేతముఖ్యుల నుంచి విషయసేకరణ చేసినతర్వాత యింకొన్ని వివరాలు అందిస్తున్నాము. —సం॥]

—మనం....అంటే జనం.

అంటే....

జరీఅంచుల జిలుగు వెలుగులు, తళుకు బెళుకుల ఒంపుల సొంపులు, బంగారుసింగారాలమేళవింపు మెచ్చి, వందలకువందలు ధారపోసి వెంకటగిరి చీరలు కొంటున్నారే-ఆజనం-అదిజనం. జరీఅంచు సొగసుగావుందని మోజుపడి ఏభైరువందలరూపాయలుపోసికొంటున్నా వెంకటగిరి చీరలో ఉండవలసినంత జరీ వుండటంలేదు. ఈమోసం నేతగాళ్లవద్ద గుట్టువిప్పటుకాకుండా జరిగిపోతుంది. ఇప్పుడేకాదు; ఎన్నోఏళ్ళుగా.

'లాక' అంటారు జరీ తూకాన్ని. ఒక్కొక చీరకు ఇన్నేసి లాకల జరీ పెయ్యాలని మాస్టర్ వీవర్ నిర్ణయించి. మార్కెట్నుంచి తెప్పించిన మేలురకం జరీని నేతగాళ్ళకు అప్పగిస్తారు: నేతకు కొంత అడ్వాన్సు ముట్టచెప్తారు. నేతగాళ్ళు ఏ వారంపైరు రోజుల్లోనే చీర నేసుకొచ్చి, జరీ తీసుకపోవాలి. అనుకున్న ప్రకారం వారంపైరు రోజుల్లో చీర నేత పూర్తిఅవుతుంది: జరీ దీనికైనా వగైరా అన్నీ చెప్పినప్రకారంగానే అందంగా నేయడమూ జరుగుతుంది. కానీ అందులో ఉండాల్సినన్ని లాకల జరీ వుండదు. 20లాకల జరీ తీసుకపోతే, చీరలోపేసేది ఏ పన్నెండో పదమూడో. తక్కిందంతా స్వాహా! ఈస్వాహాకారంమాస్టర్‌వీవర్లకు తెలియకపోలేదు. కానీ వాళ్ళు చూచీ చూడనట్టుండిపోతారు. కారణమేమిటంటే. నేతగాళ్ళు ఎంత జరీ తస్కరించినా మాస్టర్‌వీవర్లకొచ్చే నష్టమేమీ లేదు. తాను ఎన్ని లాకల జరీనైతే నేతగాడికి ఇచ్చాడో, దాని ఖరీదునుబట్టి చీర ధర నిర్ణయిస్తాడు మాస్టర్ వీవర్. వాస్తవానికి చీరలో అంత జరీలేదని తెలిసినా దొంగకు తేలుకుట్టినట్టుండిపోతాడే తప్ప, నేతగాణ్ణి అదేమని అడగడు; పోనీ జరీ ఎంతవుందో చీర ఖరీదు అంత నిర్ణయించడు. చివరికి 16 లాకల జరీచీర, 20 లాకల చీరఖరీదుతో తయారై మార్కెట్లో కొచ్చి, కొనుగోలుదారుమీద పడుతుంది. ఈ తిరకాసన్ని మనకేం తెలుస్తాయి? జరీచూస్తాం; జిగేలుమనుకుంటే వెనకాముందూ చూడకుండా కొనేస్తాం! అట్లా జరుగుతుంది వెంకటగిరి చీరల్లో పురాణా మోసం.

ఇకేమరి ఈ తస్కరించబడిన జరీ అంతా ఏమై పోతుంది అంటే, తిరిగి లక్షణంగా మాస్టర్ వీవర్ వద్దనే చేరుతుంది. నేతగాళ్ళు తాము మిగుల్చుకున్న జరీని తక్కువ ధరకు మాస్టర్ వీవర్లకే అమ్ముతారు. ఈ విధంగాకూడా మాస్టర్ వీవరే లాభ పడుతున్నారు.

ఇదొక్కటేకాదు; అసలు జిల్లాలోని చేనేతపరిశ్రమ యావత్తూ ఒక చిత్రమైన వలయంలో చిక్కుకపోయి, బయటపడలేని స్థితిలో కొట్టుమిట్టాడుతుందా అనిపిస్తుంది. మాస్టర్‌వీవర్లనబడేవారు వెంకటగిరి వరకే పరిమితంకారు. జిల్లాఅంతటా వున్నారు: జిల్లాలోఎక్కడ చేనేతపరిశ్రమ వున్నా, అదంతా వారి గుప్పెట్లో నలిగిపోతుంది. వీరిబారినుంచి పరిశ్రమను తప్పించాలనే వుద్దేశంతో ప్రభుత్వం సహ

—కొరవ 11 పేజీలో




## ఇదీ సింహపురి

ఇప్పుడెరిగారు అంతే. పిల్లకాయల సంగతి అటుంచి. పెద్దకాయలకుమాత్రం కడగళ్ల మొదలయ్యాయనే అర్థమన్నమాట. వెనకటిరోజుల్లో ఏ కాలేజీస్థాయిలోనో అడ్మిషన్లకు తంటాలుపడాల్సి వస్తుండేది. ఇప్పుడు ఎలిమెంటరీస్కూల్లో కూడా తిప్పలు తప్పడంలేదు. ఒకటో తరగతిలో చేర్పించాలన్నా సిఫారసు తప్పని సరి అయిపోయింది. పిడిపిరికి ఒక ఇంగ్లీషుమీడియంస్కూలు పుట్టుకొచ్చినా, కొరత తీరడంలేదు; స్కూళ్ళు చాలడంలేదు.

టౌన్లో పాఠశాలల మాటకు తర్వాత వస్తాము. ముందు కళాశాలల సంగతి చూద్దాం. జూలైనెల వచ్చిందంటే కాలేజీల్లో సీట్లకోసం అగచాట్లు ప్రారంభమవుతాయి. మొదట కాలేజీలో సీటు. తర్వాత పలానా గ్రూపులో సీటు. తర్వాత పలానా సెక్షన్లో సీటు. అటు తర్వాత హాస్టల్లో సీటు.. ఇట్లా 'సీట్లవేట' అంటూ పొంటూ లేకుండా సాగుతూనే వుంటుంది నెలంతా! టౌన్లోఉన్నవి మూడంటే మూడే కాలేజీలు. ఆ విధానంవే, మరొక డిగ్రీ కళాశాలను సింహపురికి ప్రసాదించమహాప్రభో అని ఎంతమంది ప్రజల పక్షాన నెల్లూరు శాసనసభ్యుడు ఆనం రాంనారాయణరెడ్డి మన ముఖ్యమంత్రులవార్ని ప్రార్థించి అడిగగా, శ్రీవారు అలవోకగా ఒక మందహాసం విసిరి "అల్లాగేయగుగాక" అని అభయముద్ర పట్టారు. నాలుగు నెలలు గడచిపోయాయి; వరదు అభయముద్ర తప్ప, ఆమోదముద్ర కాలేదు. అమర్త్య వేణుగోపాలస్వామి పేర ఒక డిగ్రీ కాలేజి రాబోతుందని 'ఆనం'వారు ఘనంగా ప్రకటించారు; కాని విద్యాసంవత్సరం ఆరంభమైపోయినా దాని ఆనవాళ్లేమీ కానరావడంలేదు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వలేదని: సర్కారువారు అనుమతిచ్చినా దేవాదాయశాఖవారు అంగీకరించలేదని తెలిసింది. అంటే ఆ ఆశ అడుగంటినట్లే లెక్క!

ఇకపోతే మూడులక్షలు జనాభా ఉన్న టౌనుకు మూడంటే మూడే డిగ్రీ కాలేజీలు- వి.ఆర్. కాలేజి, సర్వోదయ, డి.కె.డబ్ల్యు. అన్నీ కలిసి పోరుపులకైతే ఆరువేలమంది విద్యార్థులకు సీట్లుకల్పిస్తే ఎక్కువ. మరి మూడు లక్షల జనాభా ఎక్కడ, ఆరువేల సీట్లెక్కడ? పైగా మూడు లక్షలేకాదు; నెల్లూరు కాలేజీలో చదవాలని దూరాభారం నుంచి వచ్చేవారి సంగతేమిటి? చుట్టుప్రక్కల గ్రామాల నుంచివచ్చే డిగ్రీ విద్యార్థుల మాటేమిటి?

★ కాలేజిల్లో కిటకిట-

★ సీట్లకోసం కటకట!

★ మరొక కాలేజికి ఆశ లేదా?

టౌన్ జనాభా ఏలక్షన్నరో ఉన్నప్పుడు మూడో డిగ్రీ కాలేజి వచ్చింది-1971లో. ఇప్పుడు, జనాభా రెట్టింపయినా ఇంక ఆ మూడు కాలేజీలతోనే సరిపెట్టుకో మనడం ఏమి న్యాయం!

డిగ్రీ చదువుల కంటే అంధకారమయంగా ఉంది ఇంటర్మీడియెట్ చదువు. టౌన్లోని మూడు డిగ్రీ కాలేజీలు కాక, మరొక రెండు జూనియర్ కాలేజీలున్నాయి. ఇవి తరగతుల శక్తి వివక్షంగా ఉందని కాలేజీ పాలక వర్గాల వర్తమానం. ఈ సంవత్సరం 10 తరగతి ఫలితాలు అంతంత మాత్రంగా ఉన్నాయి గనుక, ఇంటర్ సీట్లకు పెద్దగిరాకీ ఉండబోదని అనుకున్నారు.

—కొరవ 10 వ పేజీలో

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఎప్పటికప్పుడు యిచ్చువారు
గుప్తా ఏజన్సీస్ ట్రంకురోడ్డు-నెల్లూరు.
ఏజంట్సు : ఎలక్ట్రిక్ ఫ్యాక్టరీలు—నోవాపాన్—రైస్‌మిల్ ప్రెంపుకు రోల్స్ పర్నిషింగ్ క్లాత్.
ఫోన్స్ : 3421, 4553 పి.పి.



# కృష్ణాపట్నం కలకలం– చిరుతపులులా? తోడేళ్లా?

అవి చిరుతపులులో, తోడేళ్లో తెలియ రావడంలేదుగా!. కృష్ణాపట్నం పరిసర ప్రాంతాలమాత్రం వాటిదెబ్బకు గజగజ వణికిపోతున్నాయి; జనం ప్రాణాలు గుప్పెట్లోపెట్టుకొని గడుపుతున్నారు. ఆ మధ్య పశువుల్ని పొట్టనపెట్టుకుంటున్నా యన్న వార్తవచ్చింది. వార్తేమిటి? కృష్ణాపట్నంవాసులు ఆలజడిగా అందో ళనగా మా కార్యాలయానికొచ్చి ఆ విష యం చెప్పివెళ్ళారు. పోయిననెల 24తేది కృష్ణాపట్నం అడివిలో మూడు చిరుతలు కనపడ్డాయని; అప్పట్నుంచి అవి దాదాపు పదిహేనుపశువుల్ని మట్టుబెట్టి ఉంటా యని వాళ్ళుచెప్పారు.

ఇప్పుడింకొక వార్త. మొన్న 7తేది ఒక ఆడమనిషిని చిరుతపులి కాజేసిందని అంటున్నారు. ఎట్లా జరిగిందో తెలియదు గానీ, ఆమెకు చావు గాయాలట; ఆస్ప త్రికి తీసుకెళ్తుండగా చనిపోయిందట. ఇది చిరుత దెబ్బేనని కృష్ణాపట్నం వారం టున్నారు.

అటవీశాఖీయుల నడిగితే అటువంటి

## జిల్లావార్తలు

వాసనలేవీ యింతదాకా తమకు రాలేదని చెప్తున్నారు. పశువులను చంపినవిషయం మాత్రం తమకు తెలిసిందని; ఐతే అది చిరుతపులి కావడానికి వీల్లేదని వారు చెప్తున్నారు. చిరుతపులి అయితే మనిషి నైనా, పశువునైనా, మెడ వాటేసుకుం టుందట. కానీ చనిపోయిన పశువులకు మెడమీద గాయాలు లేవట; వెంబడించి, తరిమితరిమి చంపిన గుర్తులున్నాయట. అది తోడేళ్లగానీ, నక్కలుగానీ చేసేపని; చిరుతపులుల పనికాదు అని అటవీశాఖవారి అభిప్రాయం.

పోతే, ఆడమనిషి చావును గూర్చి తమకింతదాకా ఏ వర్తమానమూ అంద లేదని వారు చెప్తున్నారు. పోలీసునడిగితే, వారూ తమకు తెలియదంటున్నారు. మరి ఈ వార్త నిజమో, కాదో తెలియదుగానీ, కృష్ణాపట్నంలో మాత్రం అది దట్టంగా వ్యాపించివుంది; ప్రజలు భయభ్రాంతులై వున్నారు.

ఐనా పారెస్టుశాఖవారు మాత్రం తీరిగ్గా రెస్టు తీసుకుంటున్నారంటే ఆశ్చ ర్యంగానే వుంది. అవి చిరుతలు కాక పోయుండొచ్చు; నక్కలో, కుక్కలో అయివుండవచ్చు. కానీ ప్రజలు యింతఆందోళనలో వున్నప్పుడు ఫారెస్టు శాఖవారు ఏమిచేసినట్లు? ఆ నక్కలనైనా, తోడేళ్ళనైనా కాల్చి చంపాల్సిన బాధ్యత వారిమీదలేదా? ప్రజల్లో ఏర్పడిన భీతా వహన్ని తొలగించి, సందేహనివృత్తి చేయా ల్సిన కర్తవ్యం వారిదైనలేదా?

ఉంది; కానీ పట్టించుకునే వారుదేరి?

—కొరవ 7వ పేజీలో



1న తేది నెల్లూరు బ్రిడ్జి వద్ద జరిగిన లారీ ప్రమాదం; వాలుగు శవాలు




చి॥ శ్రీనివాసశంకర్ సౌ॥ శోభన

వివాహం 30-6 83 న జరిగింది.

వివాహానికి విచ్చేసి శుభాశీస్సుల నాశీర్వదించిన కాంగ్రెస్ ప్రముఖులు శ్రీ కె వి. సుబ్బారెడ్డి, శ్రీ పి. వి శేషారెడ్డి, తదితర నాయకులకు, బంధుమిత్రులకు, మా నమస్కృతులు

యస్. వి. రమణయ్య (అమ్మాయి తండ్రి) యం.వి.ఎస్. ఆంజనేయులు (అబ్బాయి తండ్రి)

# స్కూళ్లపుస్తకాలు అంగళ్లకెట్లా చేరాయి?

మనకు వహించిన ఆం. ప్ర. ప్రభు త్వము వారు స్వయముగా అచ్చు వేయించి, స్వయముగా పంపిణీచేయుంచి, స్వయముగా విద్యార్థిలోకమున కందజేయ దలచిన పాఠ్యపుస్తకములు స్వయముగా రయముగా జయముగా దొంగబజారుకు చేరుకుంటున్న విధంబెట్టిదనిన.

ఆలోచనేమో మంచిదే; కానీ ఆచరణ లోకి వచ్చేసరికి తావారిపోతుంది. ఒకటో తరగతి నుంచి పదో తరగతిదాకా పాఠ్య పుస్తకాలన్నిటినీ ప్రభుత్వమే ప్రచురించ డం కొత్తేమీకాదు. ఐతే పంపిణీమాత్రం పాఠశాలల ద్వారానూ జరుగుతుండేది; బయట పుస్తకాలంగళ్ళ ద్వారానూ జరుగు తుండేది. ఈసారి ఆ పద్ధతి మానేసి, పాఠ్యపుస్తకాలన్నీ పాఠశాలల ద్వారానే అందజేయాలని ప్రభుత్వం తలపెట్టింది.

మంచిదే; అట్లాగే జరిగితే సక్రమ మైన ధరలకు, సులభంగా విద్యార్థులకు

## పాఠ్యపుస్తకాల బ్రతుకు బండారం

పుస్తకాలందుతాయి. కానీ యథార్థంలో అట్లాజరగడంలేదు; పాఠ్యపుస్తకాలకు కొరతలేదు. మన జిల్లాకు యిప్పటికి 8 లక్షల పాఠ్యపుస్తకాలు సరఫరా చేశా రట; ఇంకా మూడునాలుగు లక్షలు రాబో తున్నాయట. వాట్ని విద్యాశాఖకు చెం దిన డెప్యూటీ ఇన్స్పెక్టర్ల ద్వారా స్కూళ్ళకు సరఫరా చేస్తున్నారు; స్కూళ్ళలో హెడ్మాష్టర్లు పిల్లకాయలకు అందజేస్తున్నారు.

అంతవరకు బాగానేవుంది. కానీ ఈ పద్ధతిలో పంపిణీ కావల్సిన పుస్తకాలు మార్కెట్ కెట్లా చేరుకున్నాయి? అధిక ధరలకు ఎట్లా అమ్మబడుతున్నాయి? మేము బజారులో విచారిస్తే అన్ని తర గతుల పుస్తకాలూ లభ్యమవుతున్నాయి. ఉదాహరణకు: రెండోతరగతి తెలుగు వాచకం అసలుధర రూ. 1.70 లైతే, మార్కెట్లో రూ 2.50 లు. కొన్ని అంగ ళ్లలో రూ 3 లు కూడానట. 3 తరగతి తెలుగువాచకం ధర రూ 1.80; అంగ ళ్ళలో రూ 3 లు; యింకా పెచ్చుకూడా;

—కొరవ 7 వ పేజీలో




జూలై నెల 2న తేది సాయంకాలం 4-30 గం॥కు నెల్లూరు సి.ఏ.ఎం హైస్కూలు కాంపౌండునందు సదానందనగర్ ప్రారంభోత్సవ సందర్భంలో విచ్చేసిన ముఖ్యఅతిథులు శ్రీ ఆ. భాస్కరరామిరెడ్డి (మునిసిపల్ కౌన్సిలర్), శ్రీరాం మాలకొండయ్య (మునిసిపల్ ఛైర్మన్), రెవ. సదానందం (ఎక్సిక్యూటివ్ ప్రాపర్టీ డైరెక్టర్). శ్రీ కె. సి. సుబ్బారెడ్డి (ఎక్స్-ఎం.ఎల్.ఏ.) శ్రీ యు. ఎస్. విన్సెంట్ (సెక్రటరీ) శ్రీ పి. ఆశీర్వాదం (ట్రెజరర్). రెవ. బి. విక్టర్ ఇమానియల్ (జనరల్ సెక్రటరీ). శ్రీ జి. దేవదానం (ప్రాపర్టీ డైరెక్టర్), శ్రీ జి. భాస్కరరావు (ప్రాపర్టీ సెక్రటరీ) రెవ. యస్. జోసఫ్ (ప్రెసిడెంట్, ఎస్. టి. బి. సి.)

## నెల్లూరు నలుచెరగుల్లో
### విమర్శకుడు

### ఎన్జీవోల సమ్మె

ఎన్జీవోలు సమ్మెకు సమాయత్త మవుతున్నారు. నిన్న - 14వేది. కలెక్ట రాఫీసు ముందు ధర్నా; సాయంకాలం బహిరంగసభ. జి.సి.కొండయ్య. వై.వి. రంగారెడ్డి. కె. వి. సుబ్బారెడ్డి. ఎన్. వి. కృష్ణయ్య.వి.మాలకొండారెడ్డి.ఎం.పట్టాభి రామరెడ్డి తదితరులు ప్రసంగించారు. అందరూ సమ్మెనుబలపర్చారు.కొండయ్య గారు మాత్రం రిటైర్మెంట్ వయస్సు విషయం సుప్రీంకోర్టులో వుంది కాబట్టి, దాన్ని కోరడం న్యాయం కాదంటూ, ఆర్డినెన్సు రద్దుకు ఎన్జీవోలు కోరాడడం సమంజసమన్నారు. ప్రభుత్వోద్యోగుల తరపున కె. శ్రీహరి మాట్లాడారు; పట్టణ ఎన్జీఓ సంఘాధ్యక్షులు దయానందం అధ్యక్షించారు.

మొత్తమ్మీద ఎన్జీవోలు నిప్పులు కక్కుతున్నారు; ప్రభుత్వం తనగొంతు కోసుకుందని ఉద్రేకంలో ఊగిపోతున్నారు. ఐతే అన్ని సమ్మెల్లోమాదిర్నే యింటులోనూ కొందరు వ్యతిరేకులుండక పోరేదు. అటువంటివారికి తగినరక్షణ యివ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారట. వారిని రాజవాహనాల్లో ఆఫీసులకు తీసుకొస్తారట; మధ్యాహ్నం భోజన బాజనాదుల ఏర్పాటు చేస్తారట; సాయంకాలం క్షేమంగా యిళ్లచేరుస్తారట. వీరుగాక తాత్కాలికంగా పనిచేయడానికి ఎం.ఎ.లు ఎం. కామ్. లను ఎంపిక చేసి పెట్టి వున్నారట. గెజిటెడాఫీసర్లు కలెక్టరాఫీసులో, డి. డి. ఓ. ఆఫీసుల్లోవుండి, కార్యకలాపాలు కొనసాగించడానికి ఏర్పాట్లుచేశారు.

రాత్రికి ఎన్జీవో నాయకుల అరెస్టులు జరిగేట్టున్నాయి. ఇప్పటికే కొందరునాయకులఅదృశ్యంపు ఆలోచనలో ఉన్నట్లుంది. టీచర్లకు ప్రభుత్వంతో ఒప్పందంకుదిరింది: వాళ్ళు సమ్మెకు దిగడంలేదు. అది ఎన్జీఓలకు కొంత కొరతగావున్నట్టుంది.

ఏమైనా ఎన్జీవోలు రావోపేదో తేల్చేసుకునే ధోరణిలోవున్నారు. ఏమవుతుందో మరి!

### "అన్నీ అబద్ధం"!

కావలి ఎం. ఎల్. ఎ. శ్రీ పి. వెంగళరావు తాను హైదరాబాదుసమీపం మామిడిపల్లి క్వారీలో ప్రవేశించడం కాని, తన దరఖాస్తును పశుసంవర్ధకశాఖ డైరెక్టరు తిరస్కరించడంకాని, ఈ విషయంలో తాను ముఖ్యమంత్రి వ్యవసాయమంత్రి సహాయాన్ని కోరడంగాని, తనమీద పోలీస్ కేసుపెట్టడం కాని అన్నీ అబద్ధమని ఖండిస్తున్నారు.

ఆ 2.70 లకు దరఖాస్తుపెట్టుకున్నది మాత్రం నిజమని, లీజు శాంక్షన్ అయినా తాను అందులో ప్రవేశించలేదని ఆయన సెలవిచ్చారు.

ఇది ఇక్కడ తెలిసిన వార్తకాదు; హైదరాబాదునుండి వచ్చినవార్త. అదంతా కల్పితమని వెంగళరావు చెప్తున్నారుకాబట్టి, ఒకసారి విచారించి వాస్తవమేమిటో ప్రకటిస్తాము. మావార్త నిరాధారమైనదైతే క్షమాపణ చెప్పుకుంటాము, ఎందువల్లనంటే అది వ్యక్తిగతమైనద్వేషంతోనో, మరేకారణంగానో ప్రకటించిందికాదు. వెంగళరావు కొత్తవాడు; అతనిమీద ద్వేషానికి ఆస్కారమేలేదు.

### నలుగురు ఆర్.డి.ఓ.లు

హుజూరునగర్ తహశీల్దారు రాధాకృష్ణమూర్తి, కోవూరు తాసిల్దారు సత్యనారాయణ, ఆత్మకూరు తాసిల్దారు బి. పార్థసారథి, సివిల్ సప్లయిస్ నెల్లూరు మేనేజరు టి. సత్యనారాయణ ఆర్. డి. ఓ. ప్రమోషన్ పొంది, బయట జిల్లాలకు వేయబడ్డారు.

పై నలుగురికి మా అభినందనలు తెలియజేస్తున్నాము.

### ఇష్టంలేని పెళ్లి కాష్టానికి సాగనంపింది!

-అల్లాము గిసింది నాగగిరిజ అనే పదహారేళ్ళ పడతి సందంటిజీవితం. దర్గామిట్టలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో ఉంటున్న కె.వి. రమణయ్యఅనే చిన్న కాంట్రాక్టరు కుమార్తె ఆమె. 10 తరగతి పాసయింది; కాలేజిలో చేరాలని, పై చదువులకు పోవాలని కలలుగన్నది.

కాని పెద్దలు పెళ్ళి నిశ్చయించారట. మేనమామతోనే వివాహం, కాదని చెప్పే ధైర్యం లేకపోయింది; పాపం 13 తేది సాయంకాలం ఇంట్లో ఎవరూలేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు ఉరిపోసుకొని చనిపోయింది.

ఎవరు ఎన్ని వాగ్దానాలైనా చెయ్యనీండి. ఎన్నిచట్టాలు రానివ్వండి. ఈ దేశంలో ఆడపడుచులకు ఇదీ రక్షణ!

### మోచర్ల నిధి

స్వర్గీయ నటనకవి మోచర్ల రామకృష్ణయ్య స్మృతి చిరస్థాయిగా నిలిచేందుకు శాశ్వతనిధిని ఏర్పరచి, తద్వారా వారిపేరుతో సారస్వత కార్యక్రమాలు నిర్వహించదలచామనిచెప్తూ వారిశిష్యులు అభిమానులు పైనిధికి సహాయపడవలసిందిగా శ్రీ సుద్దాల మల్లికార్జునరావు విజ్ఞప్తిచేస్తున్నారు. విరాళాలు - డి. వి. రమణయ్య, చార్టర్డ్ అకౌంటెంట్, 5 24 స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2 పేరుతో పంపమని వారు కోరుతున్నారు.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు పుట్టి | | 1500-00 |
| ఐ. ఆర్. 20 | ,, | 1600-00 |
| 2508 | . | 1450-00 |
| బంగారు | సవర (8 గ్రా.) | 1380-00 |
| వెండి | (10 గ్రా.) | 30-00 |
| కోడిగుడ్లు | 100 | 42-50 |
| ,, చిల్లరగా ఒకటి | | 0-50 |

### డైరీ పోయింది

25-6-83 తేది రాత్రి 8 గంటలకు నెల్లూరు రైల్వేస్టేషనులో ఎల్. ఐ. సి. పాకెట్‌సైజు డైరీ పోయినది. ఆకుపచ్చని అట్ట, అందులో పిన్నర్ అని తెలుగాన్ దస్తూరి 23-6-83 తేది వ్రాయబడి వున్నది. ఎవ్వరికి ఉపయోగపడేదికాదు: నాకు విలువైనది. దొరికినవారు "జమీన్ రైతు" కార్యాలయములో యిస్తే తగిన బహుమతి యివ్వబడును.

జి. బాలకృష్ణయ్య
రిటైర్డు పోస్టుమాస్టరు
రాజేంద్రనగర్—నెల్లూరు.



పొగతోట - ట్రంకురోడ్డు
నెల్లూరు.


**9672**

వరి విత్తనం మావద్ద రెడీగా ఉన్నవి. కావలసిన వారు సంప్రదించండి.

ఇప్పగుంటవీరరాఘవరెడ్డి
బుచ్చిరెడ్డిపాలెం

**ఖాదీభాండారు**
ట్రంకురోడ్డు-నెల్లూరు.
మావద్ద పొందూరుధోవతులు షర్టింగులు, శిల్కులు, దోమలబారినుండి మిమ్మల్ని రక్షించడానికి మంచి దోమతెరలు విక్రయించబడును.

## భక్త్యంజలి



మా బావ

**మన్నెం వెంకటనర్సారెడ్డిగారు**

5-7-83 తేది మరణించిరి.

21-7-83 తేది ఉత్తరక్రియలు

వేపినాపిలో మా స్వగృహమున జరుగును.

పాపకన్ను జయచంద్రశేఖరరెడ్డి
సర్పంచ్-వేపినాపి

పాపకన్ను రాజశేఖరరెడ్డి
ప్రెసిడెంటు-రాపూరు పంచాయతీసమితి

పాపకన్ను దశరథరామరెడ్డి

పాపకన్ను వేణుగోపాలరెడ్డి

మామ: పాపకన్ను బలరామరెడ్డి

# జిల్లావార్తలు

(5వ పేజీ కొరవ)

## నెలబల్లి లారీప్రమాదం-నల్గురి దుర్మరణం

నాయుడుపేట సమీపాన, నెలబల్లివద్ద 12 తేది తెల్లవారి జరిగిన లారీ ప్రమాదంలో నల్గురు మరణించారు: ఐదుగురికి గాయాలు తగిలాయి.

చిత్రంగా జరిగింది ప్రమాదం. ఎ.డి.బి 8879 లారీ, మద్రాసునుండి కావేపల్లికి గంధకం వేసుకొని పోతుండిందట. తెల్లవారి 2 గంటలప్పుడు నెంబల్లి చెరువువద్దకు వచ్చేసరికి. దాని ముందువెళ్ళుతున్న లారీ వేగంతగ్గడం; ఈలారీకి బ్రేకులుపడకపోవడంతో బండి రోడ్డుప్రక్కకు వొరిగి తల్లక్రిందులై పోయిందట; లారీమీద పడుకొనివున్న అద్దరు క్రిందపడిపోయారట. సాధారణంగా ఇటువంటి ప్రమాదంవల్ల గాయాలైతే తగిలివుండవచ్చుగానీ, చావుకుదాకి తీయడం జరగదు; అందులోనూ నల్గురు చావడం మరీ దారుణం. కానీ యిక్కడ లారీ బోల్తాకొట్టడంతో గంధకమంతా దొర్లిపోయిందట; ఆ గంధకంక్రింద మనుషులు నలిగనమారి అయిపోయినట్లున్నారట. అవిధంగా ఈపెద్దప్రమాదం జరిగిందట. క్యాబిన్‌లోవున్న ముగ్గురికి కూడా మంచిగాయాలట.

చనిపోయినవారిలో ఒక ఆడమనిషి కూడా వుంది. ఆమె ప్యాంటు, షర్టు ధరించి, జుట్టు చక్కగా క్రాపు చేయించుకొని మగరాయుడిమాదిరివుందట. ఆమెది మద్రాసు అని; వాళ్ళందరు రోజూ లారీలో నాయుడుపేట వచ్చి, బియ్యం కొనుగోలు చేసి, దొంగతనంగా తమిళనాడుకు చేరవేసే ముఠాఅని అంటున్నారు. వాళ్ళవద్ద కత్తులు, కటార్లు కూడా వున్నాయట. అందరూ పాతిక, ముప్పయ్యేళ్ళ వయస్కులు. లారీత్రయివర్ను అరెస్టు చేశారు.

## ఆత్మకూరు హత్య

సాధారణంగా హత్యకు కారణం స్త్రీ అయినాకావాలి: డబ్బయినాకావాలి. ఆత్మకూరు తాలూకా పెల్లేరులో ఒకరిహత్యకు యువతి బలాత్కారమే హేతువైంది.

కుంకు వెంకటేశ్వర్లు అనునతను సావిత్రమ్మ అనే యువతిని బలాత్కరించబోయాడట. గ్రామపెద్దలు అతన్ని దావిళ్లోకి పిలిపించి, ఆయువతిచేతనే అతనిని చెప్పుతో కొట్టించారట; అంతేకాదు ఆనేరానికి విధించినశిక్ష అదన్నమాట; అది మనసులోపెట్టుకొని 3 తేది హర్షణపత్తాడు; నందోజు సుధాకర్, తమ్మినేని చినసుబ్బయ్య, సీతారామయ్య లను పొడిచాడట. సీతారామయ్య అక్కడికక్కడే మరణించాడు.

ఆత్మకూరు పోలీస్ సుధాకర్‌ను, వెంకటేశ్వర్లును, హత్యగావించబడిన సీతారామయ్య కళ్ళల్లో కారంపొడి చల్లిందన్న వనమ్మ అనే స్త్రీని అరెస్టుచేసింది.

## పుస్తకాలు

(5వ పేజీ కొరవ)

మూడోతరగతిలో పరిసర విజ్ఞానము అనే పుస్తకముట - అందులో మొదటిభాగం రూ 1-80 లైతే, బజార్లో రూ 3 లకు అమ్ముతున్నారు. రూ 4-20 ల రెక్కల పుస్తకం, రూ 6 లకు విక్రయిస్తున్నారు: నాల్గవతరగతి తెలుగుపుస్తకం రూ1-90; అంగళ్ళలో రూ 3 లు. ఐదవ తరగతి ఇంగ్లీషు అసలుధర రూ 2-60; అంగడిధర రూ 3-50 లు.

ఈ ధరలు అన్నిఅంగళ్ళలో ఒకేవిధంగావుండవు, గిరాకీనిబట్టి, స్థలాన్నిబట్టి ధరలు మారుతున్నాయి. నిజమెంతో తెలియదుగానీ, కొన్ని హైస్కూళ్ళలో పుస్తకాలు అయిపోయాయని చెప్తున్నారట; అవి దొడ్లగా బజారుచేరిపోతున్నాయట. ఇది హెడ్మాస్టర్ల లోపాయికారితనమో, లేక మరింకేవిధంగానైనా జరుగుతుందో తెలియదు.

ఇంకా దారుణమేమిటంటే, సాంఘిక సంక్షేమశాఖ ముద్రవున్నపుస్తకాలుకూడా బజారులో అమ్మకం అవుతున్నాయి. హరిజన గిరిజనాది బలహీనవర్గాల విద్యార్థులకు సాంఘిక సంక్షేమశాఖ ద్వారా ఉచితంగా అందచేయాల్సిన పుస్తకాలు అంగళ్ళకు చేరుతున్నాయంటే, వ్యవహారం ఎంత బరితెగించిపోయిందో చూడండి, అట్టమీద ముద్రవుంటుంది, అట్టచించేస్తే కానరుగదా: అందువల్ల అట్టతోనే అమ్ముతున్నారు. అదేమిటని అడగలేని, అడగని వారికి మాత్రమే ఈ పుస్తకాలు అమ్ముతున్నారట.

ఇందులో యింకొక విశేషం- ఈ అమ్మకమంతా ఏదోరహస్యంగానో దొంగతనంగానో కాక, బాహాటంగా బహిరంగంగా దర్జాగా జరిగిపోవడం.

అయ్యా! ఇదీ మన సర్కారువారు స్వయముగా జరిపిస్తున్న పాఠ్యపుస్తకాల పంపిణీ బండారం.


విదేశ విహారం

హోమ్‌నీడ్స్‌సహకారం

- మా కంపెనీ సద్ధతితో- మీరు 25-8-83 తేదిన బ్యాంకాక్, కౌలాలంపూర్, సింగపూర్ టూర్, 10 రోజులు
- సెప్టెంబరులో అద్భుతమైన టూర్ పోదలచిన- ఈ నెం 20తేది లోగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి
- మా సహాయాన్ని 16 వాయిదాల్లో తీర్చండి.

MANJOO కాంప్లెక్స్
గృహోపకరణ వస్తువులు ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌స్టాల్‌మెంట్స్‌కు ఏజెంట్లు
హోమ్‌నీడ్స్
చిన్నబజారు వెంకటేశ్వర మార్కెట్ నెల్లూరు!



# అశోక ఇంటర్‌నేషనల్ ట్రావెల్స్ అండ్ ట్రేడర్స్

ఆర్. ఆర్. స్ట్రీట్ నెల్లూరు ఫోన్ : 4258

మాపార్ట్‌నర్స్ మరియు టూరిస్టులు కలసి విదేశయాత్ర సింగపూరు, కౌలాలంపూర్, బాంకాక్,దేశములకు 14-7-83 తేదీ టూరిజం గురించి అధ్యయనం చేసుకొనుటకు వెళ్లుచున్న శుభసందర్భమున వారి విదేశయాత్ర దిగ్విజయంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తున్నాము



రాతికింది వెంకటేశ్వర్లు
మేనేజింగ్ పార్ట్‌నర్

*



తిరివీధి సుబ్బరాయుడు
పార్ట్‌నర్

*



మెంటా సత్యబాబు

—: ఇట్లు :—

బాదం వెంకటనారాయణ  దాసా లక్ష్మీనారాయణ

శ్రీమతి బయిసాని మల్లికారావు పార్టనర్సు

అశోక ఇంటర్ నేషనల్ ట్రావెల్సు అండ్ ట్రేడర్సు మేనేజింగ్ పార్టనరు శ్రీ రాతికింది వెంకటేశ్వర్లు, శ్రీ తిరివీధి సుబ్బరాయుడు విదేశపర్యటనకు వెళ్ళుచున్న సందర్భమున వారికివే మా శుభాకాంక్షలు. వారి పర్యటన జయప్రదం కావాలని కోరుచున్నాము.

శ్రీ రాజరాజేశ్వరి ఆగ్రో సెంటర్
బి. వి. బ్రదర్స్ ఫార్మాస్యూటికల్స్
బి. సుబ్బారావు Inspector.The O.P.A.C.I.Ltd,
క్రిష్ణ పైప్ ట్రేడర్స్
శ్రీ లక్ష్మి జనార్ధన రైస్‌మిల్లు. పల్లేశ్వరం
నోబుల్ హార్డువేర్స్
Rtn. బొమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం
కావలి వరసింహాలుశెట్టి & కో
Jc. G. సుధాకర్, (Vice-President
Nellore Town Jaycees.

Jc Ch సుబ్బారావు
Secretary, Nellore Town Jaycees.
శ్రీ యం. వెంకయ్యనాయుడు, MLA
మహాలక్ష్మి ఏజెన్సీస్
యస్. శేషయ్యగుప్త,
(President Nellore Town Jaycees)
శ్రీ మాదాల పొలతిమ్మయ్య
శ్రీ ధవెంకుల నరశింహం, Ex. MLA
మహాలక్ష్మి ఇంజనీరింగ్ కంపెనీ

శ్రీ యస్. గురుమూర్తి ఫోన్ : 4147, 3141
శ్రీ యడవల్లి వెంకటేశ్వర్లు
శ్రీ వై. రామచంద్రనాయుడు
మున్సిపల్ కౌన్సిలర్
శ్రీ యం మాల్యాద్రి J E Telephones
వినయ్ ఎలక్ట్రానిక్స్
శ్రీ ఆర్. వి. సుబ్బారావు శ్రీ ఆర్. వి. సత్యనారాయణరావు, ఇండియన్ ఖాదీ సెంటరు. నెల్లూరు
మంచికంటి సుబ్రమణ్యం ఫోన్: 4175

# పద్మాలయకు గ్రహణం విడిచింది!

కాంగ్రెస్ పరిపాలనలో అనుమతించ బడిన పద్మాలయా స్టూడియోస్‌ను తెలుగు దేశ ప్రభుత్వం విడువ వలసిందిగా ఆదే శించటంలో సంచలనం కలిగింది. కృష్ణ నిర్మిస్తున్న ఈ స్టూడియో ప్రాంతం పారి శ్రామిక ప్రాంతం కాదని హైదరాబాద్ కార్పొరేషన్ నగరం నిర్మాణంలోనున్న భవనాన్ని పడగొట్ట వలసిందిగా ఉత్త ర్వులు జారీ చేసింది.

పారిశ్రామిక ప్రాంతం కాకపోతే అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి నిచ్చింది. అనేది ప్రశ్న. అనాటి అదే కాంగ్రెస్ ప్రభుత్వం రామకృష్ణ సినీ స్టూడియోస్‌లో ఱంటథియేటర్ల నిర్మాణా నికి అనుమతి నిరాకరించింది కదా? మరి ఈనాటి తెలుగుదేశం ప్రభుత్వం దాన్ని రద్దు చేసి థియేటర్ల నిర్మాణానికి ఎలా అనుమతించింది?

ఇలాంటా పెద్ద గొడవ జరిగేట్లుగా ఉందని. ఇప్పుడు పద్మాలయాస్టూడియోస్ నిర్మింప బడుతున్న ప్రాంతాన్ని కూడా పారిశ్రామిక ప్రాంతంగా ప్రకటించి ఆ స్టూడియో నిర్మాణాన్ని కొనసాగించే అవకాశాన్ని కలిపించిందీనాటి ప్రభుత్వం ఏమైనా సమస్య తీరడం కారకంగా లాభించింది.

## అల్లూరి సీతారామరాజు జయంతిలో కృష్ణచిత్రం మరుగున పడిందేమి?

అల్లూరి సీతారామరాజు 88 వ జయం తిని హైదరాబాద్‌లో జులై 4 తేదీన రాష్ట్ర ప్రభుత్వం జరిపింది. ఈ ఉత్స వంలో సినిమాపోస్టర్లు వేసే ఆర్టిస్టులకేకా, గంగాధర్‌లను సన్మా నించటంతో ఇది సినిమాపరంగా కొంత వార్తను సృష్టించింది

అల్లూరి సీతారామరాజు చరిత్రను సినిమాగా తీయాలని ఎన్.టి.రామారావు పాతికేళ్ళ క్రిందటనే సన్నాహాలుచేశారు. పడాల రామారావుచే స్క్రిప్టుకూడా రాయించారు. ఆయన తీస్తాతీస్తానంటుండ గానే హీరో కృష్ణ ఆ కథను చిత్రంగా రూపొందించారు!

బ్రహ్మానందరావు

ఇటీవలి ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ ప్రచారానికి అల్లూరి సీతారామరాజు పేరును వాడుకున్నారు కూడా!

—కొరవ 11 వ పేజీలో

### ఆనందబాబు అస్తమయం

ఆనందబాబు ఎల్. వి. ప్రసాద్‌గారి పెద్దకొడుకు. ప్రసాద్ ప్రొడక్షన్స్ ఔట్ డోర్ యూనిట్‌ను నడిపేవారు. ఈ చిత్ర పరిశ్రమలోని అన్నివర్గాలవారికి ఆప్తు యుడు.

మొన్నీమధ్యనే అతని కుమారునికి ఎ. ఎ. ఎ. సుబ్బారావుగారి తమ్ముని కుమార్తెకు వివాహంకూడా జరిగింది.

జులై ఒకటవతేదీ సాయంకాలం ఆనందబాబు అకస్మాత్తుగా హృద్రోగంతో మరణించారు. ఈ వార్త దావా నలంలా వ్యాపించింది. తెం వ వ తే దీ

—కొరవ 11 వ పేజీలో

## సరిత సంచలనం

కె. బాలచందర్ తెలుగు తెరకు పరి చయం చేసిన నటి సరిత వివాహం మొదటి నుంచీ వివాదాస్పదమైంది. ఆమె సినిమాల్లో చేరిన తొలిరోజుల్లో తాను అవి వాహితనని చెప్పింది. నిజమేననుకున్నారు అందరూ.

అయితే కడప కు చెందిన వెంకట మల్లయ్య అనే ఆయన సరిత తన భార్య అనీ, తామిద్దరూ తిరుపతిలో శాస్త్రీయంగా పెళ్లి చేసుకున్నామని, ఫోటోలతో సహా పత్రికల కెక్కారు. తన భార్య తనతో దాంపత్య జీవితంగడపవలసిందిగా ఆదేశిం చాలని కడప సబార్డినేట్ కోర్టులో ఆయన దావాకూడా వేశారు. ఈకేసు కొంతకాలం

—కొరవ 11 వ పేజీలో

## ప్రశ్నలు—జవాబులు

పి. జగన్మోహన్ — నెల్లూరు

యన్టీ ఆర్ స్మారకచిహ్నంగా 'నట శేఖర' బిరుదును సత్యనారాయణకు ఇవ్వ కుండా రావుగోపాలరావుకు ఇవ్వడం 'తెలుగుదేశం' ప్రభుత్వ రాజకీయంకాదా?

—ఇమిటేషన్ ఎప్పుడూ మంచిది కాదు. సత్యనారాయణ చేసేది ఎన్. టి. ఆర్. ను దృష్టిలో పెట్టుకుని. రావు గోపాలరావు నటనలో ఒరిజినాలిటీ ఉంది.

ii) 'సాగరసంగమం'లో జయప్రద నటనపై మీ అభిప్రాయం తెలియ జేస్తారా?

—ఆమెచేత డైరెక్టర్ బాగా చేయిం చారు.

iii) పాతరోజుల్లో సినిమాకు వెళ్తే హాల్లో కూర్చోవాలనిపించేది. కానీ ఇప్పుడు ఎప్పుడెప్పుడు బయటపడతామా అనిపిస్తుంది. కారణం?

—ఆనాడు విడుదలయే చిత్రాల సంఖ్య తక్కువకాబట్టి ప్రతి విషయం లోనూ శ్రద్ధ వహించేవారు. ఇప్పుడు చిత్రాల సంఖ్య పెరిగింది. షూటింగ్ ప్రారంభించిన రోజునే విడుదల తేదీ కూడా నిర్ణయించేస్తున్న రోజులివి!

iv) చంద్రమోహన్, చిరంజీవి తమ 'నటకిశోర' బిరుదుకు తమ పేర్లముందు తగిలించుకోరేమి?

—అది వాళ్ళ వినయశీలం.


v) ఆంధ్ర, తమిళనాడు, కేరళలలో లాగే, కర్ణాటకలో రాజకుమార్, మహా రాష్ట్రలో అమితాబ్‌లకూడా రాజకీయ పార్టీలు పెడితే ఎలా ఉంటుంది?

> ప్రశ్నలు
>
> ఈ క్రింది చిరునామాకు పంపండి
>
> Kolanu BrambanandaRao
> 20 Doraiswami Gramani Street,
> Madras-600 026


—రాజకీయాల్లో నటన పెరిగి పోతుంది.

—కొరవ 11 వ పేజీలో


National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

INL-2470

# ఉత్తరక్రియలు



మాకు అత్యంత ఆప్తుడు, మా అభివృద్ధికారకుడు

**సుజాతా కన్‌స్ట్రక్షన్స్ - నెల్లూరు మేనేజింగ్ పార్ట్‌నర్**

## మన్నెం వెంకటనరసారెడ్డిగారు

**5-7_1983** తేది మంగళవారం మరణించిరి.

## వారి పెద్దకర్మ

**21-7-1983** తేది గురువారం రాపూరు తాలూకా వేపినాపిలో మా స్వగృహామునందు జరుగును.

భార్య: మన్నెం సుజాతమ్మ

కుమారులు : కృష్ణకిషోర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి. కుమార్తె : శిరీష.

---

సోదరులు : మేకపాటి రాజమోహన్‌రెడ్డి ( కృష్ణమోహన్ కన్‌స్ట్రక్షన్స్ ), మేకపాటి చంద్రశేఖరరెడ్డి, మేకపాటి రాజగోపాలరెడ్డి, వరదబండి భక్తపోతనరెడ్డి. పినతండ్రి: మేకపాటి వెంకురెడ్డి.

... The Zamin Ryot Press, ... Street, Nellore (A. P.)